**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు : 4 వేల : 2.00


## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**జమ్మికుంట, ఫిబ్రవరి 13( మన వార్త ప్రతినిధి):** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా కోరపల్లి రోడ్డు లో వ్యవసాయ మార్కెట్ దగ్గర ట్రాక్టర్ లో ఇసుకను లోడ్ చేసుకొని తీసుకొని వెళ్తుండగా ట్రాక్టర్ ను ఆపి ఇసుకకు సంపందించిన పర్మిషన్ ఆధారాలు లేవు ,ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నాడని విచారణలో తేలింది. ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి,ఇసుకను తరలిస్తున్నా విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల మహేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక ను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అప్పుల కుప్పగా తెలంగా

## పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం.ఇప్పుడు అప్పుల కుప్పగా మార్చారు'అని రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడారు. నిర్మల సీతారామన్ ఇంకా ఏమన్నారంటే? 'ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉంది. కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైంది. నేను ఏ పార్టీని తప్పుబట్టడం లేదు. ఇందిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టేషన్‌ను మోదీ ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది మోదీ ప్రభుత్వమే.ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాం. నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత ప్రధానిదే. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది.వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, బీబీనగర్‌లో ఎయిమ్స్, 2605 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు, రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు రూ.5337 కోట్ల బడ్జెట్ కేటాయింపు, ఏరుపాలెం నంబూరు మధ్య , మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం,ఐదు కొత్త వందేభారత్ ట్రైన్ల కేటాయింపు, 40రైల్వే స్టేషన్స్ రీడెవలప్, పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 31 లక్షల టాయిలెట్ల నిర్మాణం, జల్‌జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్ల కనెక్షన్లు, 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల మంజూరు, 199 జనఔషది కేంద్రాలను ఏర్పాటు..ఇలా చెప్పుకుంటూ పోతే అనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము' అని వ్యాఖ్యానించారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపు



మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా నివేదిక మేరకు ఆ రాష్ట్రంలో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది.ఈ మేరకు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. గవర్నర్ పరిధిలోకి అన్ని అధికారాలు తీసుకువస్తూ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇటీవలే మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.గత రెండేళ్లుగా తీవ్ర అశాంతి నెలకొన్న బీజేపీ పాలిత మణిపూర్‌లో బీరేన్ సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేయడంతో రాజకీయంగా అనిశ్చితి ఏర్పడింది. సోమవారం నుంచి జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలను రద్దు చేస్తూ గవర్నర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. బీరేన్ సింగ్ తర్వాత ముఖ్యమంత్రిగా ఎవరినీ ఎంపిక చేయాలో బీజేపీ అధిష్ఠానం తేల్చుకోలేకపోతున్నది. దీంతో కేంద్రానికి రాష్ట్రపతి పాలన విధించడమొక్కటే ప్రత్యామ్నాయంగా కనిపించినట్లు ఉంది.

## మేడారం మినీ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ సేవలు




మేడారం మినీ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ సేవలను అందిస్తోంది అంటున్నారు అధికారులు.హనుమకొండతో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ఇతర జిల్లాల నుంచి కూడా భక్తుల రద్దీని బట్టి ఆయా డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులో వచ్చే భక్తులను గద్దెల ముందువరకు తీసుకొస్తుండటంతో నడకబాధ తప్పినట్లయింది. ఎవరైనా జంపన్నవాగుకు వెళ్లి రావాలనుకునేవారు గద్దెల వద్దకు రావడానికి ముందే వాగు వద్ద దిగి తలస్నానాలు చేసి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మహిళలకు ఉచితప్రయాణం కల్పించడంతో తల్లుల దర్శనానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

## కుంభమేళలో సామాన్యుడిలా 10 కి.మీ నడిచి వెళ్లిన ఎంపీ ఈటల



మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఈ రోజు తెల్లవారుజామున ప్రయాగ్ రాజ్ లోని కుంభమేళ లో పవిత్ర స్నానం చేశారు.జహిరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ తో పాటు మరికొంతమంది తో కలిసి యూపీ వెళ్లిన ఈటల . రాత్రి అక్కడే బస చేశారు. కుంభమేళలో ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ప్రొటోకాల్ ఉన్నప్పటికి అవన్ని కాదనుకొని సామాన్యుడిలా ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. దాదాపు 10 కిలో మీటర్లు ప్రజలతో కాలినడకన త్రివేణి సంగమానికి చేరుకొని.. సంగంలో పవిత్ర స్నానం చేశారు. అలాగే త్రివేణి సంగమానికి పూజలు చేశారు. అనంతరం ఎంపీ ఈటలకు స్థానిక పూజారులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు.కాగా దీనికి సంబంధించిన వీడియోను ఆయన అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఎంపీ ఈటల, మాజీ ఎంపీ బీబీ పాటిల్ కలిసి ప్రజలతో పాటు నడుచుకుంటూ వెళ్లడం కనిపించింది. కాగా జనవరి 13న ప్రయాగ్ రాజ్‌లో ఈ మహాకుంభమేళ ప్రారంభం అయింది. నాటి నుంచి నేటి వరకు దాదాపు 45 కోట్ల మంది ప్రజలు ఇప్పటికే సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ నెల 26న మహాశివరాత్రి తో మహా కుంభమేళ ముగియనుంది. కాగా చివరి రోజు శివరాత్రి కావడంతో 5 కోట్ల మంది ప్రజలు పవిత్ర స్నానం ఆచరించే అవకాశం ఉందని.. ప్రభుత్వం అంచనా వేస్తుంది. ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేస్తుంది.

## సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర

# దర్శించుకున్న మంత్రి



మేడారం లో సమ్మక్క- సారలమ్మ మినీ మేడారం వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.ఈ సందర్భంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మేడారంలో నిరంతర నాణ్యమైన వైద్య సేవలు వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ, అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని తెలిపారు.భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని,త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. వనదేవతలను దర్శించుకుని సురక్షితంగా ఎవరి ఇండ్లకు వారు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ అత్రం సుగుణ , కాంగ్రెస్ పార్టీ ములుగుబ్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## వేములవాడ రాజన్న భక్తులకు

### ఇబ్బందుల్లేకుండా చర్యలు : ఈవో వినోద్ రెడ్డి




మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులు ఇబ్బందులు పడకుండా రాజన్నను తొందరగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు.ఇంజినీరింగ్, ఉద్యోగులతో కలిసి ఆలయ పరిసరాలు, దర్శనం, కోడె మొక్కుల క్యూలైన్లు, ఉచిత టిఫిన్, భోజనం, లడ్డూ కౌంటర్, సులభ్ కాంప్లెక్స్, పార్కింగ్ ఏరియా, చలువ పందిళ్ల ఏర్పాటును పరిశీలించారు.సామాన్య భక్తులు స్వామిని దర్శించుకునేందుకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25 నుంచి 27 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి జాతరకు 3 నుంచి 4 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈవో వెంట ఈఈ రాజేశ్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈలు, సిబ్బంది ఉన్నారు.

# పదో తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 13 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీమ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం,డి.గోవర్ధన్,జెడ్ పి హెచ్ ఎస్ పి.వంశీధర్ రెడ్డి మ్యాస్,టి.నరేందర్ రెడ్డి ఇంగ్లీష్,పదవ తరగతి విద్యార్థుల రికార్డ్స్ ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ తనకి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర,ఎస్.మధుసూదన్ రావు,ఏం.మంజుల,ఐ.ప్రదీప్ రెడ్డి,సిహెచ్ సంపత్ రావు,ఎన్ సత్తయ్య,ఫయాజ్,శ్రీమతి సుజాత దేవి పాల్గొన్నారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమీషనర్



**-అంబులెన్స్ లు ఇక్కడ నిలుపొద్దని ఆదేశం...**

**జహీరాబాద్, ఫిబ్రవరి 13 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కలియ తిరుగుతూ రోగులకు అందుతున్న వైద్య సేవలను, మౌలిక వసతులను సౌకర్యాలను రోగులతో అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య చికిత్సల తీరును, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరాతీశారు. రోగుల వార్డులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం మాతా శిశు ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ అంబులెన్స్‌లను నిలుపవద్దని, అందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ను ఆదేశించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మరియు మాజీ జెడ్పీటిసి కొడగండ్ల వెంకటరెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 13 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దార వెంకటేశ్వర్లు (బాబు) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకులు మాజీ జెడ్పీటిసి మాట్లాడుతూ.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ.అభ్యర్థులనుగెలిపించుకోవాలని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయేసరికి రైతులు ఎంత నష్టపోయామన్న భావనలో ఉన్నారన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై అసహనంతో ఉన్నారు.మోసపూరిత హామీలతో ప్రజలకు ఆశ చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని ప్రజలు కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు కొడగండ్ల వెంకట రెడ్డి తెలంగాణలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంది అన్నారుపార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని అన్నారుఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు యూత్ అధ్యక్షులు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు, గ్రామాకమిటి అధ్యక్షులు ఉద్యమకారులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 13 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని , శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవాలకు లైన్ క్లియర్....?




**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణలో త్వరలోనే జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట నోటాతో ఎన్నిక నిర్వహించాలనే ప్రతిపాదన ఈసారి అమలులోకి రావడం లేదని తెలుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటా చుట్టు చర్చ నడుస్తుంది. అయితే ఈ విషయంపై ఎన్నికల కమిషన్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ సారి ఏకగ్రీవ ఎన్నికలు జరిగే స్థానాల్లో నోటాను ఓ అభ్యర్థిగా పరిగణించాలని ఎన్నికల సంఘం ఆలోచన చేసినప్పటికీ..ఆ ప్రతిపా దన అమలు కావడం అసాధ్యమని తెలుస్తుంది. ఈ అంశంపై ఈసీ పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ , ఎంఐఎం , వామ పక్షాలు , టీడీపీ , జనసేన పార్టీలు పాల్గొన్నాయి. పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోలేకపోయింది.ఎన్నికల సంస్కృతిని మెరుగుపరిచే ఉద్దేశ్యంతో నోటాను అభ్యర్థిగా గుర్తించడం ఓ కొత్త ప్రణాళికగా ఎన్నికల సంఘం పరిశీలించినా...? దాని అమలుపై పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించింది. ఏకగ్రీవ స్థానాల్లో ఓటింగ్ నిర్వహించడం భారీ ఖర్చుతో కూడుకున్న విషయమని తెలిపింది. రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటించడం ఉత్తమ మార్గమని అభిప్రాయం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ మాత్రం దీనికి భిన్నంగా స్పందించింది. ఏకగ్రీవం కోసం రాజకీ యంగా ఒత్తిళ్లు , బెదిరింపులు చోటుచేసుకునే అవకాశం ఉందని నోటాను అభ్యర్థిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**-చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజ్జు భాయ్...**

**-వాలీబాల్ జూనియర్ క్రీడ కారులకు వాలీబాల్ క్రీడా కిట్ పంపిణీ...**

**చందుర్తి మండలం ఫిబ్రవరి 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**చదువుతోపాటు యువకులు క్రీడల్లో రాణించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజ్జు భాయ్ అన్నారు .గురువారం చందుర్తి జనతా గ్యారేజ్ వర్క్ షాప్ వద్ద.. జూనియర్ వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు.. ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ... యువకులు చెడు అలవాటులకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి పెట్టాలని సూచించారు..క్రీడలపై ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని తెలిపారు.. గ్రామీణ క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాల కళాశాలల్లో పీఈటీలను నియమించి క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలోజూనియర్స్ క్రీడాకారులు నిఖిల్, ప్రమేష్ రాఘవ, ప్రవీణ్, శివ, సన్నీ ,అభిషేక్, సాయి చరణ్, మనోజ్, ఇర్ఫాన్, మహేష్ ,జహీర్, గణేష్ ,భావేష్, యుగంధర్, శ్రీశాంత్ ,శ్రీ వర్ధన్, వివేక్, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్టర్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి



**-AITUC రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 13 (మన వార్త ప్రతినిధి )**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచకుండా,18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.గురువారం నాడు కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్,బర్మా క్యాంపు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వం మారి సంవత్సరం దాటిపోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయలేదని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇఎస్ఐ ఖాతాలలో డబ్బులను చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎం పీఫ్ పాస్బుక్కులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయ్ కృష్ణ, సుజాత, నరసింహ, వినోద, అనసూర్య, శంకర్, లక్ష్మి ,వినోద్, వెంకటస్వామి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## స్టెల్లామెరీస్ స్కూల్ యాజమాన్యం తీరుతో మండుటెండలో ముగ్గురు పసివాళ్లు




-విద్యార్థులు ఐదునిమిషాల ఆలస్యానికి మండుటెండలో మూడు గంటలు శిక్ష ...

-గతంలో ఫీజులు కట్టలేదని విద్యార్థులను పరీక్షలు రాయనివ్వని యాజమాన్యం ...

-స్కూల్ యాజమాన్య తీరుతో అసంతృప్తితో ఉపాధ్యాయులు ...

**(మనవార్త /బూర్గంపాడు,13, ఫిబ్రవరి,25 )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లిబంజర గ్రామంలో ఉన్నటువంటి స్టెల్లా మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై ఎన్నో అపోహాలు వస్తున్నప్పటికీ పట్టించుకోని సంబంధిత అధికారులు. ఈరోజు జరిగిన సంఘటన విద్యార్థినుల ఐదు నిమిషాల ఆలస్యానికి మండుటెండలో 3గం "పాటు ప్రవేశ ద్వారం దగ్గర నిలబెట్టి శిక్షించిన స్కూల్ యాజమాన్య తీరుతో తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటనపై విద్యార్థినిల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయురాలని ప్రశ్నించగా వారి పై దురుసుగా ప్రవర్తించి (టి సి) ఇచ్చి పంపిస్తామని బెదిరించినట్టు సమాచారం. ప్రధానోపాధ్యాయురాల దురఅహంకారానికి సంబంధిత అధికారులు చొరవ తీసుకొని స్కూల్ యాజమాన్యంపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి13(మనవార్త ప్రతినిధి):** జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు.పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్కు రెండు బాక్సను సిద్ధం చేయాలి.ప్రతి రూట్ కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు,సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతో పాటు ర్యాలీలను,సభలను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ,నోడల్ అధికారుల విధులు,బాధ్యతలు,ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల జాబితా అందజేత



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి13(మనవార్త ప్రతినిధి):** రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల జాబితా పై ఏవైన అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 631 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3,72,646 మంది ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు 181722 ఉన్నారని,మహిళా ఓటర్లు 190872 మంది, ఇతరులు 2 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇ.వి శ్రీనివాస్ రావు, నేహాల్,బిఆర్ఎస్ నుండి ప్రవీణ్ కుమార్,బిజెపి నుండి నిశాంత్,వైసిపి నుండి రజినికాంత్, టిడిపి నుండి లక్ష్మణ్, తదితరులతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టర్ కార్మికుల పట్లనిర్లక్ష్యంవిడనాడాలి



**-ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 13 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచకుండా,18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం నాడు కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్,బర్మా క్యాంపు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వం మారి సంవత్సరం దాటిపోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయలేదని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇఎస్ఐ ఖాతాలలో డబ్బులను చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎం పీఫ్ పాస్బుక్కులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయ్ కృష్ణ, సుజాత, నరసింహ, వినోద, అనసూర్య, శంకర్, లక్ష్మి ,వినోద్, వెంకటస్వామి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నాకు పబ్లిసిటీతో పనిలేదు, అభివృద్ధి జరగడమే ముఖ్యం



**ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తా**

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి13(మనవార్త ప్రతినిధి):** ప్రజా క్షేత్రంలో ప్రజలచేత ఎన్నికైన నాకు పబ్లిసిటీతో పనిలేదని, ప్రజల అవసరాలు, అభివృద్ధి ముఖ్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం రోజున నియోజకవర్గ పరోధిలోని 49వ డివిజన్ లో రెవెన్యూ కాలనీ, లోటస్ కాలనీ, ప్రకాశ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. అన్ని కాలనీలలో నడుస్తూ నేరుగా ప్రజలతో మాట్లాడారు. డివిజన్ లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమాని, అత్యవసరంగా ఉన్నహొకాలనీలలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణాల వీలైనంత త్వరగాతిన పనులను ప్రారంభిస్తారని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రకాష్ రెడ్డి పేట లో స్థానిక మహిళలు విద్యుత్తు స్థంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తిసుకువెళ్ళమని స్థానిక నాయకులకు సూచించారు. ఇందిరమ్మ కాలానిలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని వాపోయారు. ఎమ్మెల్యే వేంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలు వేసీ తీసుకురావాలని నేతలకు తెలిపారు. అనంతరం స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలసి సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు, ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ కార్యకర్తల బాగోగులు దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా,అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ నాయకులు చూసుకోవాలనిహొకోరారు. ప్రతిపక్ష పార్టీ నేతలు డివిజన్ లలో ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. డివిజన్ లలో నాయకులు ఐక్యతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ నాయకులు రఘుపల్ రెడ్డి,రాజు,కరణ్, సమద్, సతీష్త,నాగరాజు దితరులు పాల్గొన్నారు.

# డీడీఎస్ ను ముట్టడించిన మహిళా సంఘాలు



**జహీరాబాద్, ఫిబ్రవరి 13 (మన వార్తా):** తమ జమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డీడీఎస్ బాధిత మహిళా సంఘాల మహిళలు గురువారం పస్థాపూర్ లో ఉన్న డీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించారు. గోపాల్, జయప్పా, రంగమ్మ, జగన్నాథ్ రెడ్డి తదితరులు గతంలో డీడీఎస్ సభ్యులుగా ఉండి తొలగించబడ్డారు. సంఘం నుండి అంచలంచెలుగా తొలగించబడ్డ సభ్యులను ఏకం చేసి పస్థాపూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ప్రక్కన సమావేశం ఏర్పాటు చేశారు. చర్చల అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి డీడీఎస్ కార్యాలయం ముందు బైఠాయించారు. తమ డబ్బులు ఇవ్వాలని, డీడీఎస్ పరిధిలో ఉన్న భూముల విక్రయాల లెక్కలు చూపాలని నినదించారు. లెక్కలు చెప్పకుండా మహిళా సంఘాల బాధితు లకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. బాధిత మహిళా సంఘాల సభ్యులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపమని గోపాల్ హెచ్చరించారు.


## నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకుల పంపిణీ చేసిన ఖిద్ మతే అవాం సొసైటీ



**ఫిబ్రవరి 13 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 లో నిరుపేద అయిన ఇంద్రానగర్ కాలనీ కి చెందిన బాబాఅనారోగ్యకారణాలవల్ల చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఖిద్ మాతే అవాం సొసైటీ సభ్యులు అట్టి కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి అధైర్య పడవద్దని ఏ అవసరం ఉన్న తమ్ము సహాయం చేయడానికి ఉంటామని అట్టి కుటుంబానికి ధైర్యం చెప్పి తమ వంతు సహాయంగా 25 కేజీల బియ్యం ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అట్టి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాబా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని పెద్ద మనసుతో ఖిద్ మతె అవాం సొసైటీ తరఫున తమ కుటుంబానికి సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగౌస్. ఖయ్యూం. మూస. సలామ్. రమీస్. హస్సేన్. అబ్బు. తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి కొత్త ఉడిపి హెూటల్ శ్రీసుప్రభాత హెూటల్ లో టిఫిన్ చేస్తున్నారా అయితే ఈ వార్త మీ కోసమే...




**కల్వకుర్తి ఫిబ్రవరి 13 మన వార్తా ప్రతినిధి**

**సాంబార్,వడలోబొద్దింకలు వస్తున్నాయి జాగ్రత్తలి**

కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో ఉన్న శ్రీ సుప్రభాత ఉడిపి హెూటల్ లో కల్వకుర్తి పట్టణవాసులు టిఫిన్ చేస్తున్నారా అయితే జాగ్రత్త. ఈ హెూటల్ ప్రత్యేకతలు అపరిశుభ్రత. ఇక్కడ టిఫిన్ చేసినవారికి చనిపోయిన బొద్దింకలు దర్శనమవుతాయి. ఈరోజు సుమారు 11 గంటలకు టిఫిన్ చేయడానికి కస్టమర్ వెళ్లగా సాంబార్ వడ ఆర్డర్ చేయగా శ్రీ సుప్రభాత హెూటల్ లో సాంబార్ వడ లో బుద్దింక దర్శనమైంది. ఇదేంటని నిలదీస్తే అప్పుడప్పుడు బొద్దింకలు. ఈగలు. వస్తుంటాయి తప్పు జరిగింది క్షమించండి అని హెూటల్ యజమాని కస్టమర్లకు సమాధానం చెబుతున్నాడు. శ్రీ సుప్రభాత ఉడిపి హెూటల్ లో బొద్దింకలు. ఈగలు. రావడం ఇదేమి కొత్త కాదని ఇంతకుముందు కూడా ఈ విధంగా చాలా వచ్చాయని కల్వకుర్తి పట్టణవాసులు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఈ పురుగులు ఉన్న టిఫిను తిన్నవారికి ప్రాణా హాని జరగక ముందే అధికారులు ఈ హెూటల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ప్రజలు కోరుతున్నారు.

# ఉప ఎన్నికలు రాక తప్పదు....



**-రైతులకు న్యాన్యమైన కరెంటు అందివ్వాలి...**

**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశంలో వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బైపాస్ పాత వివేరా హెూటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీళ్ల కోసం ఇబ్బంది పడ్డాం..తెలంగాణ వచ్చిన తర్వాత కాళేశ్వరం కట్టి చెరువులను నింపి రైతులకు నీళ్లు ఇచ్చాం. కాంగ్రెస్ వారు మాకంటే మెరుగు చేస్తామని అధికారంలోకి వచ్చి ఉన్న పనులను చేయకుండా ఆపేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర కాలంలో అరవై ఐదు మంది హాస్టల్ విద్యార్థులు చనిపోయారు. ఎకరా ఎకరాకు రైతు భరోసా డబ్బులు వేస్తున్నారు...రైతులు ఏమైనా బిచ్చగాళ్లగా కనిపిస్తున్నారా మీ కళ్ళకు. కాంగ్రెస్ 14 నెలల పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసం సృష్టించింది రేవంత్ రెడ్డి సర్కార్. మహిళకు ఇస్తానన్న పథకాలను పక్కన పెట్టి ఒక ఉచిత బస్సు ఇచ్చారు. కానీ బస్సులను తగ్గించి మహిళపట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 2500 ఎటుపాయే..? మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇస్తామన్నారు ఏమైంది..? వికలాంగులకు మరియు పురుషులు టికెట్లు కొని నిలబడి ప్రయాణం చేసే దుస్థితి ఏర్పడింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్ల నిబంధనను ఎత్తివేయాలి. బీసీ రిజర్వేషన్లు పూర్తి చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్ళాలి. రాజకీయా పదవులలో బీసీలకు 42 శాతం పదవులు ఇచ్చినగాని , విద్య ఉద్యోగ నియమాకలో బీసీ జనాభా ప్రకారం 56 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుంటే మా కార్యకర్తల పైన కేసులు పెడుతున్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఉరుకోము. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీసుకుంటున్న కమీషన్ల పైన ప్రజలందరూ మాట్లాడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న కూడా కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలందరికీ క్వాలిటీ కరెంటు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసిలు తోటకూర అనురాధ , బీరు మల్లయ్య , భువనగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , అబ్బగాని వెంకటేష్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు....




**స్పెషల్ డ్రైవ్ తో 71 కు చేరిన కేసుల నమోదు...**

**-ఇకముందు కూడా దాడులు ఇలాగే కొనసాగుతాయి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ , అక్రమంగా ఇసుక తవ్వకాలు , రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో నమోదయిన కేసుల సంఖ్య 71 కి చేరుకుంది. ఎల్బీనగర్ జోన్ %-% 26 కేసులు , మల్కాజిగిరి జోన్ %-% 23 కేసులు , యాదాద్రి- భువనగిరి జోన్ %-% 10 కేసులు , మహేశ్వరం జోన్ - 12 కేసులు ఇలా నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు , 5 టిప్పర్లు , ఒక మినీ వ్యాన్ మరియు 8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని , ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి , వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని , నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# ఉచిత మెగా నరాల వైద్య శిబిరం గాలిపెల్లి లో

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 13 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామంలో ఈనెల 16వ తేదీ ఆదివారం రోజున గాలిపెల్లి పాఠశాల మైదానంలో డాక్టర్ అనిల్ కుమార్ తాటికొండ గాలిపెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ ధన్వి న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చైతన్య పురి కరీంనగర్ వారి అధ్వర్యం లో ఉచిత మెగా నరాల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అనీల్ కుమార్ తాటికొండ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లో లభించు సేవలు బిపి,కొలస్ట్రాల్,షుగర్,(బయోతేసిమెట్రి నరాల పరీక్ష) ఫ్రీ కనసల్ట్ ఫీజు. పక్షవాతం మూర్ఛ వ్యాధి తలనొప్పి వెన్ను పూస. నడుమునొప్పి తిమ్మిర్లు హారికాళ్ళ మంటలతో పాటు వ్యాధిని బట్టి చికిత్సలు చేసి ఉచిత మందులు ఇవ్వబడునని డాక్టర్ అనీల్ కుమార్ తాటికొండ ఏండి న్యూరో ఫిజిష్యన్ తెలిపారు ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు నలుమూలల గ్రామ ప్రజలు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు చూడగలరు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత మెగా నరాల వైద్య శిబిరం గాలిపెల్లి లో..

# వృద్ధురాలి హత్య కేసును చేదించిన పోలీసులు....



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిపి పాల్గొని మాట్లాడుతూ ఆలేరులో ఈనెల 12న తునికి మణెమ్మ హత్య కేసును 24 గంటలలో చేయించి నిందితుడునీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. నిందితుడు జనగాం చెందిన ఆటో డ్రైవర్ పుల్లంగుల శంకర్ గా గుర్తించినట్లు తెలిపారు. వృద్ధురాలు ధరించిన రెండున్నర బంగారు పుస్తెల తాడును దొంగలించి హత్య చేసినట్లు డిసిపి వివరించారు. ఘటనాస్థలంలో దొరికిన ఆధారంగా నిందితుని పట్టుకున్నట్లు తెలిపారు. దొంగలించిన సొత్తును ఓ కిరాణా షాపులో విక్రయించి డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు.గతంలో జనగామ జిల్లాలో ఒక కిరాణా షాపు లో దొంగ తనముచేసి జైలుకు వెళ్ళి వచ్చాడు. ఈ సమావేశంలో ఏసీపీ రమేష్ కుమార్ , సిఐ కొండలరావు , సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ..




**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 13 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గురువారం రోజున ఎగ్జామ్ సంబంధించిన ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల జీవితానికి మూల స్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మించి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు,పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు.విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,మరియు ఉపాధ్యాయ బృందం,డా.బి.ఆర్ అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షులు పసుల నరేష్,కమిటీ సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

## అరుగుంటపల్లి,బొల్లారం గ్రామలకు కలిపి నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయండి



**వాజేడు పిబ్రవరి 13 మనవార్త**

వాజేడు మండలంలోని మురుమూర్ ఎంపిటిసి పరిధిలో ఉన్న బొల్లారం గ్రామస్థులు ఓటు వేయుటకు ప్రెగళ్లపల్లిలో ఉన్న పోలింగ్ స్టేషన్ కు రావాలంటే 8 కిలోమీటర్ల దూరం ఉందని, బొల్లారం గ్రామానికి దగ్గర ఉన్న అరుగుంటపల్లి గ్రామానికి బొల్లారం గ్రామానికి కలిపి క్రొత్తగా అరుగుంటపల్లి గ్రామంలో నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలనీ, కృష్ణపురం ఎంపిటిసి పరిధిలో ఉన్న పెద్ద గంగారం ఓటర్లను దగ్గర్లో ఉన్న టేకులగూడెం పోలింగ్ స్టేషన్ కు,ఎడిజర్లపల్లి ఎంపిటిసి పరిధిలో ఉన్న మండపాక గ్రామ ఓటర్లను అందుబాటులో ఉన్న పూసురు పోలింగ్ స్టేషన్ కు మార్పు చేయాలనీ అఖిలపక్ష మండల పార్టీ అధ్యక్షులు,మండల నాయకుల ఆధ్వర్యంలో వాజేడు ఎంపీడీఓ విజయకు దరఖాస్తు చేశారు.ఈ కార్యక్రమంలో వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి,దెనర్జన్, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పెరుమాళ్ళ రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ కార్యదర్శి రఘుపతి,బిజెపి పార్టీ నాయకులు కందుల రామకిశోర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూనెం రాంబాబు,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సర్వేశ్వరరావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న వనదేవతల గద్దెల ప్రాంతాలు



**-ముందస్తు ప్రణాళికతో హ్యాపీగా పుణ్య దర్శనాలు చేసుకుంటున్న భక్తులు...**

**-ఇప్పటికే 5 లక్షలకు పైగా మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారుల అంచనా...**

**ములుగు పిబ్రవరి 13 మనవార్త**

మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికీటిలాడుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులను గద్దెల ప్రాంతాలపైకి దేవాదాయ శాఖ అధికారులు అనుమతి ఇస్తుండడంతో భక్తుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి.ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదు. ఈ నెల 12 నుండి మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని మేడారం,ఐలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో జాతరలో సమస్యలు లేకుండా కొనసాగుతున్నాయి. మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంతంలో భక్తులు వడదెబ్బకు గురి కాకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక మ్యాట్లను ఏర్పాటు చేశారు. జంపన్న వాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక నల్లాలు ఏర్పాటు చేయడంతో పుణ్యస్నాలను ఆచరిస్తున్నారు.మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడం జరిగింది. మేడారం గ్రామానికి నాలుగు దిక్కుల దాదాపు మూడు కిలోమీటర్ల వరకు నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నడంతో ఎలాంటి దుర్వాసన వెదజల్లడం లేదు.జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నడంతోపాటు గద్దెల ప్రాంతాలలో తొక్కేసినలాట జరగకుండా భక్తులకు సూచనలు చేస్తున్నారు. ఈ నెల 12 న ప్రారంభమైన మినీ మేడారం జాతరలు రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతర్లకు నిధులు కేటాయించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నిధులతో చేపట్టాల్సిన పనులను పలు శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అంచనాలను తయారుచేసి పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయించారు.

# లక్షెట్టిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటానని లక్షెట్టిపేట సర్కిల్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎన్నికయిన చింత అభినయ్ కు పూల బొకే బహుకరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజుతో కలిసి అయన మాట్లాడుతూ.. నిస్వార్థంగా సేవ చేస్తానని, ప్రజా, విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. సమాజంలోని అన్ని వర్గాల కోసం పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, సీనియర్ నాయకులు గోల్కొండ సత్తయ్య, చాతరాజు రాజేష్, వేముల ప్రేమ్ సాగర్, జక్కుల రాజలింగు, గుత్తికొండ శ్రీధర్, అలుగునూరి నరేష్, దుంపల భాస్కర్, బొల్లెడ్ల విజయ్ కుమార్, పానగంటి శేఖర్, మాజీ కౌన్సిలర్ సురేష్ నాయక్, చిన్న రమేష్, గడ్డం వినీత్, కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అల్లంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి చీకటి తిరుపతి, ప్రచార కార్యదర్శి భైరం లింగన్న, పెండెం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌతు మనోహర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి




**రౌతు మనోహర్ కు సిపిఎం నేతల ఘన నివాళులు**

**ఫిబ్రవరి13బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలంబీ**

**(మన వార్త ప్రతినిధి రమేష్)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రౌతు మనోహర్ జీవితం నేటికీ ఆదర్శం అని, ఆయన ఆశయ స్ఫూర్తి కోసం ఉ ద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.పరకాలలోని సిపిఎం నేత రౌతు మనోహర్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రౌతు శ్రీరామ్, రమేష్, అజయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. పరకాల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడడంలో మనోహర్ కృషి ఎనలేనిదని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందించే గుణం అయనదని, పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మనోహర్ ఆశయ స్ఫూర్తితో నేటి యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జీవనంలో ఆదర్శం మరణంలో ఆదర్శంగా నిలిచిన మనోహర్ లాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకున్నా ఆయన కోరుకున్న నవ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వ్యాపారమైన నేటి రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం ఎర్రజెండా కోసం పాటుపడిన రౌతు మనోహర్ జీవితం నేటి యువతకు ఆదర్శం అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడమే మనోహర్ కు నిజమైన నివాళి అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.రౌతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి.తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ.ప్రజా సంఘాల నాయకులు బి,సంపత్, ఆదం, కృష్ణంరాజు, సర్వేశం పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలన....



**జమ్మికుంట, ఫిబ్రవరి 13( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని జమ్మికుంట–2 ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.గర్భిణీలకు, చిన్న పిల్లలకు మహిళలకు అందుచున్న సేవలు మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి సంబందించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సేవల కోసం వచ్చే వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించినారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ , డీ ఎం హెచ్ ఓ వెంకటరమణ తో పాటు డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందునాయక్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ స్వామి, వావిలాల మెడికల్ అధికారి డాక్టర్ రాజేష్, మహొూన్నత పటేల్, సీ హెచ్ ఓ శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, ఏ ఎన్ ఎం మంజుల,రజిత మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగరాజన్ పై దాడిని ఖండించిన

## వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయ అర్చకులు,ఆలయ యూనియన్ సభ్యులు



**వేములవాడ ఫిబ్రవరి 13 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ దాడి కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు,ఆలయ యూనియన్ సభ్యులు గురువారం ప్రధాన అర్చక ఈశ్వరిగారి సురేష్, ఉప ప్రధాన అర్చక ఆలయ యూనియన్ ఉపాధ్యక్షులు చంద్రగిరి శరత్, గోపన్నగారి చందు మాట్లాడుతూ..ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని,ఆలయ అర్చకులకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీధర్,అర్చక స్వాములు, ఏఈఓ శ్రావణ్,ఆలయ పర్యవేక్షకు వరి నరసయ్య, జనరల్ సెక్రటరీహొకే.శ్రీనివాస్ ఉన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ లో రక్తహీనత పై అవగాహన కార్యక్రమం..




**వేములవాడ ఫిబ్రవరి 13 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ప్రపంచ అనేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో రక్తహీనత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చీకోటి సంతోష్ కుమార్, ఆర్థోపెటిక్ డాక్టర్ జి ప్రవీణ్, మహిళా డాక్టర్లు నాగమల్ల పద్మలత, డాక్టర్ లీల శిరీష ఉమెన్స్ వింగు చైర్ పర్సన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ డాక్టర్ శోభారాణి పాల్గొని రక్తహీనత వల్ల వచ్చే వ్యాధులు ఇబ్బందులు గురించి విద్యార్థులకు వివరించారు. రక్తహీనతని నియంత్రించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎలాంటి ఆహారపు అలవాట్లు ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ..తమ పాఠశాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరి కిషన్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.